**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 19-10-2018.**

# *దసరా ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు సహకరించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు*

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ది.10.10.2018 నుండి ది.18.10.2018 వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఉత్సవాల సందర్భంగా దసరా పర్వదినంతో పాటు, మూలా నక్షత్రం, తెప్పోత్సవం రోజుల్లో భక్తుల రద్దీ అధికమైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సమన్వయంతో పరస్పరం సహకారం అందించి విధులు నిర్వహించిన వివిధ జిల్లాల నుండి వచ్చిన లోకల్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది అన్ని వేళలా అప్రమత్తంగా వ్యవహరించి ఉత్సవాలు విజయవంతానికి అంకిత భావంతో, బాధ్యతగా విధులు నిర్వహించి, ఈ దసరా ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తోర్పడినందుకు అందరిని నగర పోలీస్ కమీషనర్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ లో జరిగిన అభినందన సభలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయరాణి ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ నవాబ్ జాన్ గార్లు ఉత్సవాల సందర్భంగా దసరా పర్వదినంతో పాటు, మూలా నక్షత్రం, తెప్పోత్సవం రోజుల్లో భక్తుల రద్దీ అధికమైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి అందరికి ధన్యవాదాలు తెలిపి అమ్మవారి చిత్రపటాన్ని మరియు లడ్డు ప్రసాదం అందచేయడం జరిగింది.

ఈ అభినందన సభలో ఇతర జిల్లాల పోలీస్ అధికారులతో పాటు, నగర ఎ.డి.సి.పి.లు ఎ.సి.పి.లు మిరయు ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

-- xx --